



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 240 శుక్రవారం12-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

# కుండపోత


హైదరాబాద్ : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం మెదక్, నిజామాబాద్, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో కుండపోతవర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మెదక్ జిల్లాలో వ ర్షం బీభత్సం సృష్టిస్తోంది. 4 గంటల వ్యవధిలో 17 సెంటీమీటర్ల అతి భారీ వర్షం కురిసింది. ఆర్‌డీఓ కార్యాల యం వద్ద 176 మిల్లీమీటర్ల వర్షపా తం నమోదవగా రాజ్‌పల్లిలో 132 మి ల్లీమీటర్లు మేర కురిసింది. అటు కు ల్చారం, పాతూర్, హవేలీఘన్‌పూర్, ఎల్దుర్తి, రామాయంపేట్‌లో భారీ వర్షపాతం నమోదు అయింది. ఈ నేపథ్యంలో మెదక్‌లో వర్షప్రభావం తీవ్రం గా కనిపించింది. మెదక్ పట్టణం లో అతి భారీ వర్షం కురవడంతో పట్టణంలోని రోడ్లు అన్నీ చెరువులను తలపిస్తూ జలమయం అయ్యాయి. వాహనదారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బం ది పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోకి భారీ గా వరద నీరు చేరింది. మెదక్‌లోని గాంధీనగర్ కాలనీ, సాయినగర్ కాల నీ వెంకట్రావు నగర్ కాలనీ, ఫతే నహ ర్ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

పలుఇళ్లల్లోకి, వ్యాపార సముదాయాల్లోకి వరద నీరు చేరింది. భారీ వర్షం కారణంగా పలు దుకాణ సముదాయాల ముందు ఉంచినవాహనాలు నీట మునిగాయి. రాందాస్ చౌరస్తా వ ద్ద డివైడర్‌ను జేసీబీ సహాయంతో ము న్సిపాలిటీ సిబ్బంది కూలగొట్టడం తో వరద నీరు బయటకు వెళ్తోంది. మె దక్‌లోని బాలికల కళాశాలను వరద నీ రు ముంచెత్తడంతో మోకాళ్ల లోతు నీళ్ల నుంచి లెక్చరర్ల సహాయంతో విద్యార్థు లు బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని కుల్చారంలో 8.7 సెంటీమీటర్లు, పాతూర్‌లో 8.1 సెంటీమీటర్ల వర్షం కురిసింది. హవేలీఘన్‌పూర్ మండలం నాగపూర్‌లో 6.4, ఎల్దుర్తి మండలం దామరంచలో 5.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక హైదరాబాద్ %-% మెదక్ ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తోంది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.నిజామాబాద్ జిల్లా



బోధన్ నియోజకవర్గ వ్యాప్తంగా మోస్తారు వర్షం కురిసింది. గురువారం వేకువజాము నుంచి నియోజకవర్గంలోని బోధన్‌తో పాటు ఎడపల్లి, రెంజల్ మండలాలలో మోస్తారు వర్షం కురిసింది. తేలికపాటి వర్షం కురవడంతో వాతావరణం చల్లగా మారింది.జోగులాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. మొత్తం 445.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా సగటు వర్షపాతం 34.2 మిల్లి మీటర్లుగా ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. కాలూరు , తిమ్మనాదొడ్డిలో 70.5 మి.మీ , ధరూర్లో 4.8 మి.మీ, ,గద్వాల్లో 1.7 మి.మీ, ఇటిక్యాల్లో 17.7 మి.మీ , మల్దకల్లో 21.7 మి.మీల వర్షం కురిసిందని వివరించారు. ఘట్టులో 87.5 మి.మీ,ఐజాలో 52.5 మి.మీ ,రజోలిలో 62.8 , వడ్డేపల్లెలో 46.9 , మనోపాడ్లో 32.1 , ఉండవెల్లిలో 14.2 , అలంపూర్లో 22.9 , ఎర్రవల్లిలో 9.7 మి.మీ వర్షపాతం నమోదయ్యిందని పేర్కొన్నారు.కొనసాగుతున్న రుతుపవన ద్రోణి..రాష్ట్రంలో ఆగ్నేయ దిశలో తూర్పు బంగాళాఖాతంలో రుతువన ద్రోణి కొనసాగుతుందని, దీంతో


మిగతా 2లో



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

హైదరాబాద్/చర్ల : మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గరియాబండ్ జిల్లా గరియాబాద్‌లో పోలీ స్ బలగాలకు, మావోయిస్టులకు జరిగిన ఎన్ కౌంటర్ లో పది మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయి స్టు కేంద్ర కమిటీ సభ్యుడు, మనోజ్ కూడా అలియాస్ మోడెం బాలకృష్ణ తో పాటు ఒరిస్సా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ అలియాస్ పాండు మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో వరంగల్ ఘన్‌పూర్‌కు చెందిన మ నోజ్ మృతి చెందినట్లు బలాగాలు గుర్తించాయి. మనోజ్‌ను బాలన్న, రామ చందర్, భాస్కర్ అనే పలు పేర్లతో పిలుస్తారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న మనోజ్‌పై రూ.2 కోట్ల వరకు రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మనోజ్ చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.కేంద్ర కమిటీలో కీలక సభ్యుడైన మనోజ్ మృతితో మావోయిస్టుల కు పెద్ద ఎదురుదెబ్బ

మిగతా 2లో



## మోహన్ భగవత్‌కు 75 ఏండ్లు.. ప్రత్యేక వ్యాసంతో మోడీ విషెస్

న్యూఢిల్లీ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన సంచాలకులు మోహన్ భగవత్ గురువారంతో తమ 75వ సంవత్సరంలోకి ప్రవేశించారు. అత్యంత ప్రధానమైన ఈ హిందూత్వ సంస్థ సారధ్య బాధ్యతల్లో ఉన్న భగవత్‌కు ప్రధాని నరేంద్ర మోడీ , అధికార ఎన్‌డిఏ భాగస్వామ్యపక్షాల నేతలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సర్‌సంఘ్‌చాలక్‌గా ఆర్ఎస్ఎస్ సారధ్య బాధ్యతల్లోని వారిని వ్యవహరిస్తారు. ఆయన నాయకత్వ పటిమను ప్రధాని మోడీ ప్రశంసించారు. ప్రత్యేకంగా ఆయన కార్యదక్షతను కొనియాడుతూ ప్రధాని పేరిట వెలువడ్డ

మిగతా 2లో

# దేశానికి సీడ్‌హబ్



హైదరాబాద్: దేశానికి సీడ్ హబ్ గా రాష్ట్రం నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియా, ఆఫ్రికా సీడ్ సమ్మిట్ 2025లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ అవసరాల్లో 60 శాతం విత్తనాలను రాష్ట్రం నుంచే సరఫరా చేయడమే కాకుండా, 20కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. రాష్ట్ర విత్తన ఉత్పత్తి సామర్థ్యాన్ని మంత్రి వివరించారు. వెయ్యికి పైగా విత్తన కంపెనీలు, ఆధునిక పరిశోధన, ప్రాసెసిం గ్, నిల్వ సదుపాయాలతో పాటు కఠినమైన నా ణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల తెలంగాణ విత్తనాలకు గ్లోబల్ గుర్తింపు లభించిందని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో అమలు

మిగతా 2లో



## అటవీ సిబ్బందికి పోలీసుల ప్రయోజనాలు

హైదరాబాద్ పోలీసులకు అందే ప్రయోజనాలన్నీ అటవీ సిబ్బందికి వర్తింపజేస్తామని రాష్ట్ర అటవీ శాఖ శాఖ మంత్రి కొం డా సురేఖ అన్నారు. అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు. ఇకపై ప్రతిభావంతులైన ఫ్రంట్‌లైన్ అధికారులకు ఏటా రూ. 10 వే లు నగదు పురస్కారం అందిస్తామని మంత్రి ప్రకటించారు. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక మూఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పిం చిన అమరుల త్యాగాలు వృథా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని ఆమె గు ర్తు చేశారు. గురువారం నగరంలోన నెహ్రూ జూలాజికల్ పార్కు ఆవరణలోని అమరవీరుల విగ్రహం వద్ద నిర్వహించిన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ డాక్టర్ జితేందర్, రాష్ట్ర అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మ ద్ నదీమ్, రాష్ట్ర అటవీ ప్రధాన అధికారి డాక్టర్ సువర్ణలతో కలసి పాల్గొ ని స్మారక చిహ్నం వద్ద పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు

మిగతా 2లో



## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు ఊరట

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందుగానే ఓటర్ల జాబితాలో తన పేరు చేర్చుకున్నారని ఆరోపిస్తూ, ఆమె చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు గురువారం కొట్టివేసింది. అదనపు ప్రధాన న్యాయమూర్తి మెజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా ఆ పిటిషన్‌ను కొట్టేశారు. ఫిర్యాదుదారు వికార్ త్రిపాఠి తరఫున సెప్టెంబర్ 10న హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదిస్తూ 1980 జనవరిలో సోనియా గాంధీ భారత పౌరురాలు కాకుండానే ఆమె పేరును న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటరుగా నమోదుచేసుకున్నారని తెలిపారు.

భారత పౌరురాలు అనిపించుకునేందుకు ముందు ఆమె దేశ నివాసి అయి ఉండాలి. అందుకు రేషన్ కార్డు, పాస్‌పోర్టు ఉండాలి అని వాదించారు. తప్పును గుర్తించిన ఎన్నికల సంఘం ఆమె పేరును తర్వాత ఎన్నికల జాబితాను తొలగించింది. ఢిల్లీ నియోజకవర్గంలో సోనియాగాంధీని ఓటరుగా 1980లో చేర్చి, 1982లో తొలగించి, మళ్లీ 1983లో తిరిగి చేర్చారని నారంగ్ తెలిపారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 175(4) సెక్షన్ కింద ఆయన ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోనియా గాంధీ 1983లో భారతీయ పౌరురాలయినప్పుడు 1980లో ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఎలా చేర్చారో పోలీసులు దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. ఏదో ఫోర్జరీ, మోసం జరిగి ఉంటుందని తెలిపారు.




## నేపాల్ జైలులో 8 మంది ఖైదీల మృతి..15 వేల మంది పరారీ

ఖాట్మండూ: నేపాల్‌లో జెన్‌జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరా చేసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్నట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం మాదేష్ ప్రావిన్స్‌లో రమేచాప్ జిల్లా జైలు గోడలను గ్యాస్ సిలిండర్‌తో పేల్చి పరారవ్వడానికి ప్రయత్నించిన ఖైదీలను నివారించడానికి భద్రతా సిబ్బంది జరిపిన కాల్పుల్లో ముగ్గురు ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఖైదీల మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది.13 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని రమేచాప్ జిల్లా ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. గురువారం జైలు గేటు తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్ కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించడానికి ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయన్నారు. యువ నిరసనకారులు అనేక జైళ్ల సౌకర్యాలపై దాడి చేసినప్పుడు జైళ్లు గోడలు పగుల గొట్టడం ప్రారంభమైంది.ఈ హింసాకాండ మంగళవారం ప్రారంభమైన తరువాత దాదాపు 24 జైళ్ల నుంచి 15,000 మంది ఖైదీలు పరారయ్యారని తెలుస్తోంది. కేవలం స్వల్ప సంఖ్యలోనే ఖైదీలు తిరిగి రావడం లేదా అరెస్టు కావడం జరిగింది. గండకి ప్రావిన్స్‌లో కస్కి జిల్లా జైలు నుంచి 773 మంది ఖైదీలు పరారయ్యారు. వీరిలో 13 మంది భారతీయులు కాగా, నలుగురు విదేశీయులని జైలర్

మిగతా 2లో

## గొర్రెల స్కామ్‌లో బాధితులకు ఇడి నోటీసులు



దిన పత్రిక తొలి సమయం

శుక్రవారం12 సెప్టెంబర్ 2025

# కుండపోత

రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శుక్రవారం రాష్ట్రంలో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, మహబూబాబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో మూడు రోజులు పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది.ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనంలోని పురాతన గది పై కప్పు కూలింది. గురువారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న కలెక్టర్ వెనుక భాగం కూలిపోయింది. అతి పురాతన నిజాం కాలం నాటి భవనం ఉండడం వల్ల కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేక పోవడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. జిల్లా పాలనాధికారి ఉండే, జిల్లాకు సంబంధించి వివిధ రికార్డులు భద్ర పరిచే కార్యాలయాన్ని పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. దీనికి అధికారుల నిర్లక్ష్యమని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టి లో పెట్టుకుని పాత భావననికి మరమ్మతులు చేయించకపోవడం కొసమెరుపు.హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎన్‌డిఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్,పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

తగిలింది. 10 మంది మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయాని గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా తెలిపారు. ఉదయం నుండి భద్రతా దళాలు మావోయి స్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. థానా మెయిన్‌పూర్ ప్రాంతంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో గరియాబంద్ ఇ30, ఎస్‌టిఎఫ్, కోబ్రా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మొదలుపట్టాయి. ఇప్పటివరకు 10 మంది మృతదేహాలను ఆటోమేటిక్ ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మృతుల్లో ఎవరెవరు ఉన్నారనేది అధికారికంగా ఇంకా నిర్ధారించలేదు. గరియాబంద్ జిల్లా ఎస్‌పిన నిఖిల్ రఖేచా ప్రకారం, ఈ ఎన్‌కౌంటర్ గురువారం ఉదయం నుంచి మైన్‌పూర్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో జరిగింది. మావోయిస్టులు ఈ ప్రాంతంలో ఉన్నారని నిర్దిష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఈ-30 యూనిట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్), కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ (కోబ్రా) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ ఆపరేషన్ బుధవారం రాత్రి నుంచి ప్రారంభమై గురువారం ఉదయం తీవ్రమైన కాల్పులతో ఉధృతమైంది. 'ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా బలగాలు మావోయిస్టులతో భీకర కాల్పులు జరిపాయి. ఇప్పటివరకు 10 మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాము, పలు ఆటోమేటిక్ ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నాము,' అని బలగాల ఉన్నతాధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాల్లో ఎకె-47లు, ఇన్సాస్ రైఫిల్స్, ఎస్-ఎల్‌ఆర్‌లులు, ఇతర ఆధునిక ఆయుధాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. మావోయిస్టు సీనియర్ కమాండర్ మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ ఈ ప్రాంతంలో ఉన్నాడని నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. ఆయన సారథ్యంలో ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు ఊపందుకున్నాయని ఇంటెలిజెన్స్ రిపోర్టులు సూచించాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో అతనితో పాటు ఒడిశా స్టేట్ కమిటీ సభ్యుడు ప్రమోద్ అలియాస్ పాండు కూడా మృతి చెందినట్లు అనధికారిక సమాచారం ఉంది, అయితే ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా రాలేదు.అయితే భద్రతా సిబ్బంది, మావోయి స్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎదురు కాల్పులు ముగిసిన తర్వాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశముం దని తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు కార్యకలాపాలను అరికట్టడానికి భద్రతా బలగాలు చేస్తున్న ప్రయత్నంలో మరో ముందడుగు. 2025లో ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 225 మంది మావోయిస్టులు వివిధ ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందినట్లు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి, ఇందులో బస్తర్ డివిజన్‌లో 208 మంది ఉన్నారు. ఇదిలా ఉంటే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పార్తాపూర్ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ ఐకే ఎల్లిసెల ధృవీకరించారు.పార్తాపూర్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్నా పక్కా సమాచారంతో అడవులను జల్లెడ పడుతున్న బలగాలకు మావోయిస్టులు తారసపడడంతో ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని ఈ క్రమంలో ఓ మావోయిస్టు హతమైనట్లు స్పష్టం చేశారు..

# దేశానికి సీడ్‌హబ్

చేస్తున్న రైతు భరోసా (పంటలకు పెట్టుబడి మద్దతు) విధానాన్ని వివరించారు. రైతుల ఖాతాలో నేరుగా సబ్సిడీ జమ చేయడం ద్వారా, రైతు తనకు నచ్చిన నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ విధానంతో పారదర్శకత పెరిగి, రైతును శక్తివంతంగా మార్చడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఆఫ్రికా దే శాలు ఇలాంటి విధానాన్ని పరిగణనలోకి తీసుకుంటే, నాణ్యమైన విత్తనాల వినియోగం పెరిగి ఉత్పాదకత, ఆహార భద్రత గణనీయంగా మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఈ సమ్మి ట్ భారత్,- ఆఫ్రికా దేశాల మధ్య వ్యవసాయరంగంలో సంబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తోందని ఆకాంక్షించారు. ఈ సమ్మిట్ కేవ లం వాణిజ్యంపై కాకుండా, సీడ్ డిప్లొమసీ ద్వా రా విశ్వాసాన్ని పెంపొందించడం, శాస్త్ర పరిజ్ఞా నం పంచుకోవడం, సుస్థిరమైన వ్యవసాయం న కు భవిష్యత్తులో పరస్పరం కలిసి పనిచేయడం కో సం ఒక వారధిగా నిలుస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. భారతదేశం గ్రీన్ రివల్యూషన్ ద్వా రా ప్రపంచంలోనే తొలిసారిగా ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించిందన్నారు. నాణ్యమైన విత్తనంతోనే ఈ విజయం సాధ్యమయిందని,నాణ్యమైన విత్తనమే లేకపోతే పంట లేదని, రైతు ప్రగతి సాధ్యం కాదన్నారు. ఆఫ్రికా ఖండం లో ప్రధానంగా మొక్కజొన్న, జొన్న, సజ్జ వంటి పంటలు పండుతున్నప్పటికీ, అనేక మంది రైతులు ఇప్పటికీ వాళ్లు దాచుకున్న పంటలో కొంత ధాన్యాన్ని విత్తనముగా వాడుతున్నారని, ఇది ఉత్పాదకతను తగ్గించే అంశమని తెలిపారు. ఆఫ్రికా దేశాలకు సస్యశ్యామలమైన నేలలు, అనుకూల వాతావరణం ఉన్నందున సరైన సమయంలో సరైన విత్తనం అక్కడ రైతులకు అందించడం అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ఆఫ్రికా విత్తన మార్కెట్ విలువ దాదాపు 3.99 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. భారత్, -ఆఫ్రికా భాగస్వామ్యంతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, రైతులు, పరిశోధకులు, విత్తన సంస్థలు కలిసి అధికంగా లాభపడవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు.

# అటవీ సిబ్బందికి పోలీసుల ప్రయోజనాలు

అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొం డా సురేఖ మాట్లాడుతూ విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని సూచించారు. విధి ని ర్వహణలో 1984వ సంవత్సరం నుండి ఇప్పటివరకు తెలంగాణ రా ష్ట్రంలో 22 మంది తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు ప్ర భుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అటవీ సంపదను రక్షించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటవీ శాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఆ కార్యక్రమంలో చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎలుసింగ్ మేరు, పిసిపిఎఫ్ జౌహరి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, సౌత్ జోన్ డిసిపి స్నేహామెహరా, అడిషనల్ పిసిపిఎఫ్ లు సి. శరవనణ్, , ప్రియాంకవర్గీస్, జూపార్కుల డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్ హిరెమత్, క్యూరేటర్ జె. వసంత, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ లు యన్. క్షితిజ, డాక్టర్ జి. రామలింగం, జిహెచ్ఎంసి అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ వివిఎల్. సుభద్రాదేవి, జూపార్క్ డిప్యూటీ డైరెక్టర్ (వెట్) డా.ఎం.ఎ. హకీమ్, డిప్యూటీ క్యూరేటర్ మల్ దొడ్డి బర్నోబా, అసిస్టెంట్ డైరెక్టర్ (వెట్) శ్రీనివాస్ , మాజీ క్యూరేటర్ లు ఎ. శంకరణ్, రాజశేఖర్, మాజీ డిప్యూటీ క్యూరేటర్ ఎ. నాగమణి, అసిస్టెంట్ క్యూరేటర్లు నాజియా తబుసుమ్, ఎన్.లక్ష్మణ్, డిఆర్ఓలు మాదవీలత,కరుణాకర్, ఎఫ్ఎస్ఓలు వెంకట్ రావు, మంజుల, పిఆర్ ఓ హనీఫ్ ఉల్లా, జడ్ఈఓ దీపక్,జూ పరిపాలన విభాగం అధికారులు ఖుద్దుస్, పిఎస్ ఎన్ శ్రీనివాస్, లియాకత్ హుస్సేన్ , జూ సార్జెంట్ ఎం.ఎ. రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ జైలులో 8 మంది ఖైదీల మృతి..15 వేల మంది పరారీ

రాజేంద్రశర్మ వెల్లడించారు. అన్ని ప్రావిన్సుల జైళ్ల నుంచి ఎంతమంది పారిపోయారో ఇంకా డిపార్టుమెంట్ ఆఫ్ ప్రిజన్ మేనేజ్‌మెంట్ వివరాలు సేకరిస్తోంది. నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీస్ దళం, నేపాల్ పోలీస్ దేశం అంతా ఖైదీల కోసం గాలిస్తున్నారు. వీలైనంతవరకు వేగంగా వారిని తిరిగి అరెస్టు చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నామని డైరెక్టర్ జనరల్ లీలా ప్రసాద్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి నౌబస్తా రీజినల్ జైలు లోని నౌబస్తా సంస్కరణ గృహం వద్ద బాలనేరస్థులకు, భద్రతా బలగాలకు జరిగిన ఘర్షణలో ఐదుగురు బాలనేరస్తులు చనిపోయారు. ఈ సంఘటనలో మరో నలుగురు తీవ్రంగాగాయపడ్డారు.బాలనేరస్తులు భద్రతా సిబ్బంది నుంచి ఆయుధాలను కాజేయడానికి ప్రయత్నించగా పోలీస్ కాల్పులు జరిపారని నౌబస్తా బాలనేరస్తుల సంస్కరణ గృహం అధికారి చెప్పారు. ముఖ్యమై జైళ్ల నుంచి పరారైన ఖైదీల వివరాలకు సంబంధించి బాంకే జువెనైల్ రిఫార్మ్ సెంటర్ నుంచి 122 మంది, బాంకే జిల్లా జైలు నుంచి 436,సుంధర లోని ఖాట్మండూ వాలీ సెంట్రల్ జైలు నుంచి 3300 మంది, లలిత్‌పూర్ లోని నక్కు జైలు నుంచి 1400 మంది, డిల్లీ బజార్ జైలు నుంచి 1100 మంది ఖైదీలు పరారయ్యారని తేలింది.ఇవి కాక మహోత్తరి లోని జలేశ్వర్ జైలు నుంచి 575 మంది, సున్సారీ లోని ఝుంకా జైలు నుంచి 1575, చిట్వాన్ నుంచి 700 మంది, కపిలవాస్తు జిల్లా జైలు నుంచి 459 మంది,కైలాలి జైలు నుంచి 612 మంది, కాంచన్‌పూర్ జైలు నుంచి 478 మంది, సింధూళి జైలు నుంచి 500 మంది, ఖైదీలు పరారయ్యారని వార్తా పత్రిక కథనం వెలువడింది.భారత్ నేపాల్ సరిహద్దు వద్ద గస్తీ కాస్తున్న భారత పారామిలిటరీ దళం సహస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బి) అంతర్జాతీయ సరిహద్దుతోపాటు వివిధ ప్రాంతాల్లో దాదాపు 60 మందిని పట్టుకుంది. వీరిలో చాలామంది నేపాలీయులే. వీరు నేపాల్ జైళ్ల నుంచి పారిపోయి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ సరిహద్దుల వద్ద వీరిని పట్టుకున్నట్టు అధికారులు తెలిపారు. వీరిని సంబంధిత రాష్ట్రాల పోలీసులకు అప్పగించి విచారించనున్నట్టు తెలిపారు. పట్టుబడిన ముగ్గురిలో ఇద్దరు తాము భారతీయులమే అని చెప్పారు. అయితే ఇది ఎంతవరకు నిజమో పరిశీలించవలసి ఉంది. ఇదిలా ఉండగా నేపాల్‌భారత్ సరిహద్దులోని రౌతాహత్ జిల్లా గౌర్ జైలును పగుల గొట్టి సరిహద్దును దాటుతున్న 13 మంది ఖైదీలను భారత్ నేపాల్ సరిహద్దుకు కాపలాగా ఉన్న భారత పారామిలిటరీ దళం సహస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బి ) గురువారం పట్టుకుంది. బైర్‌గణీయ చెక్‌పోస్టు వద్ద వీరిని అదుపు లోకి తీసుకుంది. వారిని నేపాల్ పోలీసులకు అప్పగిస్తారు. హోమ్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అజమాయిషీలో సహస్త్రసీమబల్ పనిచేస్తుంది. భారత్ నేపాల్ సరిహద్దు లోని ఎలాంటి కంచె లేని 1751 కిమీ పొడవునా గస్తీ కాస్తుంది. 50 బెటాలియన్లు అంటే 60,000 మంది భద్రతా సిబ్బంది ఇందులో నియమాకమయ్యారు. నేపాల్ సరిహద్దుతో బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్, సిక్కిం, సరిహద్దులను పంచుకున్నాయి. నేపాలీ భద్రతా దళాలు ఎపిఎఫ్‌తో ఎస్ఎస్‌బి ఎప్పటికప్పుడు చేరువగా ఉంటుందని, ఈ రెండూ సంయుక్తంగా గస్తీ కాస్తుంటాయని సీనియర్ అధికారి చెప్పారు. మొత్తం 291 మంది ఖైదీల్లో శిక్ష అనుభవిస్తున్న దాదాపు 260 మంది జెన్ జెడ్ ఆందోళనలను ఆసరా చేసుకుని జైలు నుంచి పరారయ్యారు. వారిలో 31 మందినే పోలీసులు తిరిగి వెనక్కు తీసుకు రాగలిగారు. మరో 13 మందిని భారత భద్రతా దళాలు పట్టుకున్నాయి. ఇంకా మిగిలిన 216 మంది పరారీలో ఉన్నారు.

# మోహన్ భగవత్‌కు 75 ఏండ్లు.. ప్రత్యేక వ్యాసంతో మోడీ విషెస్

వ్యాసం కొన్ని పత్రికలలో వెలువడింది. వసుధైవ కుటుంబకం ఆదర్శ వ్యక్తిత్వం మెహన్ భగవత్ సొంతం అని ప్రధాని కొనియాడారు. 2009 నుంచి ఆర్ఎస్ఎస్‌కు భగవత్ సంచాలకులుగా ఉంటూ వస్తున్నారు. ఇది ఇప్పుడు ఆయన జన్మదిన వజ్రోత్సవం కావడంతో పలువురు బిజెపి నేతలు అభినందనలు వెలువరించారు.సంఘ్ పరివార్‌ను విస్తరింపచేసుకుంటూ, చివరికి ఇది మైనార్టీల ఆలోచనల్లోకి కూడా చేరుకునేలా చేసేందుకు మోహన్ భగవత్ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రముఖులు ప్రశంసించారు. అధికారంలో ఉన్న బిజెపికి, సంస్థకు మధ్య సరైన సమన్వయం సాధిస్తూనే, అవసరం అయినప్పుడు పాలకపక్షానికి కూడా చురకలు పెడుతూ నిర్మాణాత్మక రీతిలోనే కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతకు ముందు వాజ్‌పేయి హయాంలో బిజెపి సారధ్యంలో సంకీర్ణ ప్రభుత్వ చలామణి తరువాతి దశలో 2004లో మోడీ సారధ్యంలో బలీయమైన బిజెపి సారధ్య ప్రభుత్వం వచ్చినదశలోనూ మోహన్ భగవత్ సమన్వయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. సేవాభావన ప్రధాన అంతర్లీన ఉద్దేశంగా ఉన్న ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా 32 వరకూ సంస్థలు కూడా ఉన్నాయి. విద్యా, కార్మిక, యువజన సంబంధిత అనుబంధ సంస్థలను బలోపేతం చేయడం, సరైన సమన్వయం కొనసాగించడం మోహన్ భగవత్ నాయకత్వ లక్షణానికి గీటురాయి అయింది. ప్రత్యేకించి ఆర్ఎస్ఎస్ బయటి ప్రపంచంతో, మార్పులు చేర్పులతో ప్రమేయం లేకుండా ఉంటోందనే అభిప్రాయాన్ని దూరం చేయడంలో మోహన్ భగవత్ కీలక పాత్ర పోషించారు.ఇతర మతాల మనోభావాలను కూడా గౌరవించాల్సి ఉందనే పిలుపుతో ఆయన కీలక సందేశాలు వెలువరించిన సందర్భాలు ఉన్నాయి. ప్రతి మసీదు కింద ఓ శివలింగం ఉంటుందనుకోరాదు. అదే విధంగా ప్రతి భారతీయుడి డిఎన్ఎ ఒకే విధంగా ఉండాలని భావించరాదని చెప్పిన దశలో ఆయన ఈ సంస్థకు సరికొత్త రూపం తీసుకువచ్చే తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలతో సంస్థను మమేకం చేసే యత్నాలు సాగించారు, ఆర్ఎస్ఎస్ పట్ల అనుమానాస్పద చూపులతో ఉన్న ముస్లిం మైనార్టీల వైఖరిని సంస్థ పట్ల మార్చేందుకు పాటుపడ్డారని బిజెపి విశ్లేషకులు తెలిపారు. అంతకు ముందు సంస్థలు పలు బాధ్యతలు స్వీకరించి , దేశమంతటా పనిచేసిన అనుభవం పొందిన ఆయన అంతకు ముందు ఈ స్థానంలో ఉన్న కె సుదర్శన్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. విజయదశమి తో ఆర్ఎస్ఎస్ శతజయంతి నేపథ్యంలో మోహన్ భగవత్ సారధ్యం కీలకం అయింది. భగవత్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, పలువురు ఇతర మంత్రులు , సంఘ్ ప్రముఖులు శుభాకాంక్షలు పంపించారు.

## గొర్రెల స్కామ్‌లో బాధితులకు ఇడి నోటీసులు

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గొర్రెల స్కామ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. గొర్రెల స్కామ్ కేసులో బాధితులకు ఇడి నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఇడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఎపికి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి వారికి దళారి వ్యాపారి మొయినుద్దీన్ డబ్బులు చెల్లించలేదు. రైతులకు చెల్లించాల్సిన డబ్బును బినామీ ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నారనే ఆరోపణలున్నాయి. అధికారులు, బ్రోకర్లు కుమ్మక్కై రైతులకు దక్కాల్సిన నిధులు స్వాహా చేశారని ఇందులో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు, మాజీ మంత్రి తలసాని ఒఎస్‌డి పైనా కూడా కేసులు నమోదయ్యాయి. రూ.2.1 కోట్ల మేర అక్రమాలు జరిగాయనే కోణంలో అవినీతి నిరోధకశాఖ ప్రారం భించిన దర్యాప్తులోనే దాదాపు రూ.700 కోట్ల మేర స్కామ్ జరిగిందని ప్రాథమికంగా వెల్లడైంది. ఎసిబి విచారణ ఆధారంగా ఈ కేసులోకి ఇడి రంగ ప్రవేశం చేసింది. ఈ స్కామ్ లో రూ.1,000 కోట్లకుపైగా దారి మళ్లి ఉంటాయనే ఇడి అంచనా వేసింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఎసిబి ఆరోపిస్తోంది. గొర్రెలు కొనకుం డానే కొన్నట్టు రికార్డులు తయారీ చేశారని, వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఎసిబి పేర్కొంది.

## క్రికెట్ మ్యాచే కదా.. జరగనివ్వండి: భారత్-పాక్ పోరుపై సుప్రీం



న్యూఢిల్లీ : ఆసియా కప్‌లో భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ రద్దుకు దాఖలైన పిటిషన్ తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై అత్యవసరంగా విచారణ తేదీ ఖరారు చేయాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం పిటిషనర్ తరపు న్యాయవాదికి తెలిపింది. ఎందుకింత తొందర అని ప్రశ్నించారు. న్యాయమూర్తులు జెకె మహేశ్వరి, విజయ్ బిష్ణోవ్‌తో కూడిన ధర్మాసనం ముందు విచారణకు పిటిషన్ వచ్చింది. 2025 ఆపియా కప్ లో భాగంగా ఈ నెల 14వ తేదీన దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం దాయాదులు భారత్ పాక్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరగాల్సి ఉంది.ఆదివారం మ్యాచ్ ఉంది. ఎంతైనా ఇది క్రికెట్ ఆటనే కాదు. దీనిపై తొందరపడి చేసేదేముంది? మ్యాచ్ జరగనివ్వండి, వెనువెంటనే దీని వాయిదాకు పిటిషన్ విచారణ చేపట్టాలా? అని ధర్మాసనం నిలదీసింది. పాక్ ఉగ్రవాదులు పహల్గామ్‌లో నరమేధం సాగించారని, అమాయకులైన భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్నారని, ఆ దేశంతో క్రికెట్ మ్యాచ్ నిలిపివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు అయింది. ఉర్వశి జైన్ ఆధ్వర్యంలో నలుగురు లా విద్యార్థులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. వెంటనే విచారణకు అప్పీల్ చేశారు. మ్యాచ్ ప్రజల సెంటిమెంట్‌కు, జాతీయ భావనకు విరుద్ధం అవుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. నిజానికి అయితే ఎటువంటి క్రీడ అయినా సంబంధిత జట్లు ప్రాతినిధ్యం వహించే దేశాల మధ్య సామరస్యానికి, మైత్రికి దారితీయాల్సి ఉంటుంది.అయితే పహల్గామ్ దాడి తరువాతి ఆపరేషన్ సిందూర్‌తో పరిస్థితి ఇందుకు అతీతంగా మారింది. మన పౌరుల ప్రాణాలు పొయ్యాయి. మన జవాన్లు ప్రాణాలకు తెగించి సాహస చర్యకు దిగారు. ఈ దశలో ఇరుదేశాల మధ్య క్రికెట్ ఏ ఉద్వేగాలతో సాగుతుందని పిటిషన్‌లో ప్రశ్నించారు. మ్యాచ్ జరిగితే ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు పోయిన పహల్గామ్ బాధిత కుటుంబాలు తల్లడిల్లుతాయని, మ్యాచ్‌ను ఎవరూ జీర్ణించుకోలేకపోతారని తెలిపారు. సయ్యాటకు దిగే పక్షంతో క్రికెట్ ఆట అనుచితం అవుతుందన్నారు. మన భారతీయ సైనిక దళాలు, మొత్తం మీద దేశ ప్రజల స్థయిర్యాన్ని కించపరుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో వరద బాధిత ప్రాంతాలకు విపత్తు సాయంగా రూ. 1200 కోట్లు ప్రధాని మోడీ గురువారం ప్రకటించారు. వైపరీత్యాల వల్ల మృతులైన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 వేలు వంతున ప్రకటించారు. అనాథలైన పిల్లలకు పిఎం కేర్స్ పథకం కింద సాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించారు. విపత్తులో క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం అందించిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. బాధితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జాలీ గ్రాంట్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి కష్టసమయంలో బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతుచిక్కని చార్లీ కిర్క్ హంతకుడు



ఒరెమ్(యుఎస్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు, కన్జర్వేటివ్ పార్టీ క్రియాశీలక కార్యకర్త చార్లీ కిర్క్(31) హత్యకు గురయ్యారు. అమెరికా ఇప్పటికే నిండిపోయింది, ఇండియా నుంచి వచ్చే వారికి వీసాలు ఇవ్వనవసరం లేదని, స్వదేశీ ప్రజలకే పాధాన్యం ఇవ్వాలని ఆయన సెప్టెంబర్ 2న ఓ పోస్ట్ పెట్టి సంచలనం సృష్టించారు. చార్లీ కిర్క్, 'టర్నింగ్ పాయింట్ యుఎస్ఎ' యూత్ ఆర్గనైజేషన్ సిఈవో, సహవ్యవస్థాపకుడిగా ఉండేవారు. ఉతా వ్యాలీ యూనివర్శటీ క్యాంపస్‌లో ఓ చర్చా కార్యక్రమంలో పాల్గొనప్పుడు కిర్క్ హత్యకు గురయ్యారు.చార్లీ కిర్క్‌పై కాల్పులు జరిపిన వ్యక్తిని గుర్తించే పనిలో పోలీసులున్నారని గురువారం ఉతాలోని ఓ అధికారి తెలిపారు. అతడు పైకప్పు నుండి దూకి మరీ పారిపోయాడు.కాల్పులు జరిపిన ప్రాంతం నుండి శక్తిమంతమైన బోల్టాక్షన్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్‌బిఐ తెలిపింది. దర్యాప్తు రెండవ రోజు కూడా కొనసాగుతున్నది. షూటర్ ఎవరు, అతడి లక్ష్యం ఏమిటి, అతడి లొకేషన్ లేక సాక్ష్యం వంటివి ఏవి దర్యాప్తు అధికారులకు అంతుచిక్కడంలేదు. వారు సెక్యూరిటీ వీడియోలను కూడా జల్లెడ పట్టారు.

# చండీగర్ జాతీయ మహాసభకు సిపిఐ పిలుపు

### రాజమండ్రి నుండి రెండు బస్ లలో బయలుదేరిన జట్ల సంఘం కార్మికులు

### బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ నుండి దేశాన్ని కాపాడడమే జాతీయ మహాసభ లక్ష్యం

### సీపీఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు చండీగర్ లో స్వాగతం పలకనున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



తొలి సమయం /కాకినాడ రాజమండ్రి, సెప్టెంబర్ 11:సెప్టెంబర్ 21 నుండి 25 వరకు పంజాబ్ రాజధాని చండీగర్ లో జరగనున్న సీపీఐ జాతీయ మహాసభలు సందర్భంగా 21 న జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ లో పాల్గొనేందుకు తూర్పుగోదావరి జిల్లా నుండి రెండు బస్సుల్లో జట్ల లేబర్ యూనియన్ కార్మికులు గురువారం తెల్లవారుజామున చండీగర్ కు బయలుదేరారు అ బస్ లను సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు జెండా ఊపి ప్రారంభించారు

ఈ సందర్భంగా మధు, జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు కుంద్రపు రాంబాబు మాట్లాడుతూ సిపిఐ జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్లో ఈనెల అనగా సెప్టెంబర్ 21 తేదీన జరగనున్నందున ఛలో చండీగఢ్ పిలుపుమేరకు సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేసేందుకు తూర్పుగోదావరి జట్ల లేబర్ యూనియన్ సభ్యులు సుమారు 100 మంది మొదటిరోజు ప్రదర్శన లో పాల్గొనేందుకు రెండు బస్ లలో బయలుదేరి వెళ్లారని అన్నారు జట్ల సంఘ నిధులు పెద్ద ఎత్తున వెచ్చించి , పార్టీ శత వసంతాల వేడుకల తరుణంలో జరుగుతున్న జాతీయ మహాసభల సందర్భంగా జరుగు మొదటి రోజు ప్రదర్శనలో పాల్గొనేందుకు వెళ్తున్నామని అన్నారు. బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ నుండి దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని వామపక్ష పార్టీలను ఏకతాటిపైకి తీసుకు రావడానికి ఈ మహాసభలు దోహదపడతాయని వారు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జట్ల లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి పి లావణ్య, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, జట్ల సంఘం అధికార బడి సభ్యులు నల్ల రామారావు, పి దేముడు బాబు, కళ్ల అప్పలనాయుడు, వెంకటరావు బాలకృష్ణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశంలో జట్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్పా రమణ, ఉపాధ్యక్షులు పి దేవుడు బాబు, రొప్పం బాలకృష్ణ , సహాయ కార్యదర్శులు కక్కల దుర్గాప్రసాద్, రెడ్డి వెంకట్రావు, కోశాధికారి కాళ్ళ అప్పలనాయుడు పాల్గొన్నారు

## కర్ణాటక శాసన మండలిలో ఎన్ఆర్ఐ ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారం

### హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సి రాజేందర్ రెడ్డి




తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 11కర్ణాటక మాజీ మంత్రి లేట్ బేగనే రామయ్య కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కర్ణాటక శాసన మండలిలో కొత్త సభ్యురాలిగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..ఈ కార్యక్రమం గురువారం ఉదయం విధాన సౌధలోని బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగింది. ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కర్ణాటక శాసన మండలిలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం కాంగ్రెస్ పార్టీకి బలాన్నిచ్చే దిశగా, అలాగే ఎన్ఆర్ఐలతో రాష్ట్రానికి ఉన్న అనుబంధాన్ని మరింతగా బలపరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు..ప్రమాణ స్వీకార వేడుకకు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరతి కృష్ణకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్‌లో ప్రజాసేవలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమానికి లేట్ బేగనే రామయ్య కుటుంబం ఆతిథ్యం వహించింది..

## గురుపూజోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించినజనసేన పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్



తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 11 చిట్యాల గ్రామంలో ఈ రోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉన్నటువంటి జడ్పీహెచ్ఎస్ యుపిఎస్ పాఠశాల లో ఉన్నటువంటి ఉపాధ్యాయులందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి విద్యార్థిని విద్యార్థులకు దేశ భవిష్యత్తును తీర్చి తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి దేశానికే గర్వకారణం అనీ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అరోజు విజయ్ కుమార్ మరియు జీ. యాకయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు, వందేమాతరం ఫౌండేషన్ చిట్యాల అధ్యక్షుడు మొగలగాని శ్రీనివాస్ మరియు మాజీ 4వ వార్డు సభ్యులు వల్లపు లావణ్య మహిళా నాయకురాలు దాసరి స్వాతి మరియు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

## చాతకొండ పంచాయతీ కు స్ట్రీట్ లైట్స్ అందించిన కొల్లి ఫౌండేషన్ సమస్య తెలిపిన గంటలోనే స్పందించిన చైర్మన్ కల్పనా చౌదరి






తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 11 : లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయతీ పరిధిలో వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి 36 వాట్స్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. పాల్వంచ నుండి కొత్తగూడెం వెళ్తున్న ఆమెను దర్గా దగ్గర కలిసిన గ్రామస్తులు రేగళ్ల తరహాలోనే తమ గ్రామంలో కూడ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి మహిళలకు, యువతులకు టైలరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఇదే క్రమంలో వీధి దీపాల సమస్య గురించి గ్రామ పంచాయతీ సెక్రటరీ సంధ్యరాణి తెలిపిన వెంటనే స్పందించి 10 వీధి దీపాలను (36 వాట్స్) కొల్లి ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ రూప్లా నాయక్ ద్వారా సెక్రటరీ కు అందచేశారు. గ్రామాభివృద్ధి కోసం ముఖ్యంగా మహిళ అభ్యున్నతి కోసం మంచి ప్రణాళిక చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కల్పనా చౌదరి కు పంచాయతీ సెక్రటరీతో పాటుగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించిన డిఎస్పీ అబ్దుల్ రహమాన్, కేవీ రంగా కిరణ్



తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రామాంజనేయకాలనీ శ్రీశ్రీశ్రీ సాయిగణేష్ దత్త మందిరంలో జరగనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను గురువారం కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, బీజేపీ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ విడుదల చేశారు. ఈ నెల 22 నుండి 11 రోజులు దసరా వరకు అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో అలంకరణ చేసి లలితా సహస్రనామ కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, భక్తులు నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొనాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# నాయకుల గూడెం లో తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాలు...

### నయా దోపిడీకి వ్యతిరేకంగా పోరాడ డానికి సిద్ధం కావాలి



తొలి సమయం సుజాతనగర్/కొత్తగూడెం సెప్టెంబర్ 11: నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్యముషాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, వీర్ల మల్లేష్ బొడ్డు కేశవరావు భూక్య శ్రీను అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయవకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, శ్రీను, రమేష్, నరేష్, మెదిని లక్ష్మీ నరసింహారావుతదితరులు పాల్గొన్నారు.

# ముద్ర సిబ్బందికి వెంటనే వేతనాలు ఇవ్వాలి

### లేని పక్షంలో పోరాటానికి సిద్ధం -డబ్ల్యూజేఐ



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 11ముద్ర పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు,సిబ్బందికి యాజమాన్యం వెంటనే వేతనాలు చెల్లించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ)డిమాండ్ చేసింది. డబ్ల్యు జే ఐ రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్ రజ్జు భయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ ఓ ప్రెస్ మీట్ ద్వారా తెలియ జేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆన్లైన్ వేదికగా గురువారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముద్ర దిన పత్రిక సంబందించిన అంశంపై ప్రధానంగా చర్చ జరిపింది.నాలుగు,ఐదు నెలల నుంచి ముద్ర యాజమాన్యం జీతాలు చెల్లించకపోవడంతో ఆ పత్రికలో పనిచేస్తున్న సబ్ ఎడిటర్లు, డిజైనర్లు వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు . ముద్రలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఏడాదికాలంగా అరకొర జీతాలు చెల్లిస్తూ వచ్చిన యాజమాన్యం కొన్ని నెలలుగా మొత్తానికే జీతాలు నిలిపివేసిందని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జీతాలు అడిగిన ప్రతిసారి.. మా దగ్గర ఉన్నప్పుడు ఇస్తాం.. మీరు అప్పు తెచ్చుకోండి.. అంటూ ముద్ర యాజమాన్యం చెప్పడంతో.. దొరికిన చోటల్లా అందులో పని చేస్తున్న సిబ్బంది అప్పు తెచ్చుకున్నారని వారు తెలిపారు. ప్రస్తుతం యాజమాన్యం జీతాలు చెల్లించక చేతులు ఎత్తేయడంతో అందులో పని చేస్తున్న సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తమ వద్ద పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించక, మరోవైపు పేపరును మూసివేయడం ద్వారా ముద్ర యాజమాన్య ప్రతినిధులు కార్మిక చట్టాలను ఉల్లంఘించారని డబ్ల్యూ జే ఐ నేతలు ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని చెప్పుకొనే నాయకులు సారథ్యం వహిస్తున్న పత్రికలోనే సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. మరికొన్ని పత్రికలు, ఛానళ్లలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఆయా యాజమాన్యాలు సిబ్బందికి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారికి మద్దతుగా పోరాటం చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తామని హెచ్చరించారు

# ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 11 శ్రీరంగాపూర్ మండలంలోచిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి.2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది.కార్యక్రమం లో %బాజఖీ% రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ గారు, జిల్లా సోషల్ మీడియా ఆశన్న గారు, %బాజఖీ% నాయకులు చంద్రయ్య సంపత్,వంశీదేవ్, మరియు సిట్టిరాజుల శివ మరియు గ్రామస్థులు రంగస్వామి, నాతి ముని,బొట్టు శ్రీను,కురుమన్న, బుడత బాలయ్య, వసంతపురం పెంటయ్యా, మహేష్ పెంటగుంతల రంగస్వామి,తుపడా నరసింహ, బోడి శ్రీను గారు మరియు ఇతరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు వీలైనంత త్వరగా నిర్మించుకోండి.

### భూమి పూజ కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 11. ఇందిరమ్మ ఇండ్లను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నిర్మించుకోవాలని, బిల్లులు కూడా అంత త్వరగా మీ అకౌంట్లో జమవుతాయని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్మిస్తున్న పలుఇందిరమ్మ ఇండ్లకు మల్లి బాబు యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాజకీయాలు వర్గాలకతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మంజూరు చేసి, ఇండ్లను నిర్మించడం కార్యక్రమం కొనసాగుతూ ఉందని, దానిలో భాగంగా కామేపల్లి మండలంలో 470 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని, అంతకుముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఖజానా ఖాళీ చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని పట్టించుకోకుండా స్వార్థంతో ఖజానాను లూటీ చేసినప్పటికీ, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం తో పాటు కొన్ని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, రైతులకు ఉచిత విద్యుత్తు కార్యక్రమం, గృహ అవసరాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ కార్యక్రమం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించిందని, ముఖ్యంగా మన ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ కల్పించినందుకు కృషిచేసిన గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మేకల లక్ష్మీనారాయణ బొమ్మగాని వెంకన్న గంట శ్రీను బొమ్మగాని నాగేంద్రబాబు, బత్తుల వీరబాబు గొడుగు రమేషు వేముల నరసింహారావు,, వేముల నాగ శంకర్ మొగిలి శ్రీను, శీలం పుల్లయ్య,దేరంగుల తిరపయ్య, తురక, బిక్షం బత్తుల రాంబాబు బండి లక్ష్మీనర్సు, తిరుమల కొండ బాబు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇండ్ల లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ప్రతిభకు వేదికగా ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్రస్థాయి క్రీడలు

### విద్యతో పాటు క్రీడలు కూడా అంతే ముఖ్యం.

### ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్రస్థాయి క్రీడలను ప్రారంభించిన

### ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ సీతలక్ష్మి



తొలిసమయం,కొత్తగూడ:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగులపల్లి గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య పాఠశాలల విద్యార్థుల సమక్షంలో ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్రస్థాయి క్రీడలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ సీతలక్ష్మి క్రీడలకు ప్రారంభించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి, భవిష్యత్తు బలోపేతానికి ఈ క్రీడలు కీలకమవుతాయి. విద్యతో పాటు క్రీడలు కూడా అంతే ముఖ్యం. క్రీడలు క్రమశిక్షణ, నిబద్ధత, జట్టు భావనను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు దృఢసంకల్పంతో కృషి చేస్తే తప్పక ప్రత్యేక గుర్తింపు పొందగలరు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది. గెలుపు,ఓటములు సహజం, కానీ ప్రతి ఆటలోనూ పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలి" అని సలహా ఇచ్చారు.మూడురోజులపాటు కొనసాగే ఈ క్రీడల్లో వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ మాధవి దేవి, ఓఎస్డీ శ్రీనివాస్, అధికారులు రామారావు, గంగాధర్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్య నాయక్, ఆర్‌సిఓ రత్నకుమారి, ప్రిన్సిపాల్ అజయ్ సింగ్, కల్పనతో పాటు 23 పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎన్నో కుటుంబాల కు ఆపద సమయంలో ఉపశమనం

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్




తొలి సమయం సెప్టెంబర్ 11 2025డోర్నకల్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ముఖ్యమంత్రి సహాయనిధిని లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన ధరావత్ బద్రుకి రూ.2,50,000/-, రాంపురం గ్రామానికి చెందిన పులుగుజ్జు శ్రీవాస్తకి రూ.6,00,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసిలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ,

మా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎన్నో కుటుంబాలు ఆపద సమయంలో ఉపశమనం పొందుతున్నాయి. నా నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో అందిన ఈ ఆర్థిక సహాయానికి హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో ఓపెన్ బ్యాలెట్

### స్వచ్ఛందంగా ఓపెన్ బ్యాలెట్ లో పాల్గొన్న కార్మికులు

### కటిన ఆంక్షలు విధించిన యాజమాన్యం



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 11.సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఓపెన్ బ్యాలెట్ కు కార్మికులో అనూహ్య స్పందన జీర్ణించుకో లేని యాజమాన్యం

సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు)ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్న సీటు ఈరోజు రేపు కార్మికుల వద్దకు వెళ్ళి ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జరుగకుండా సింగరేణి సంస్థ అధికారులు సెక్యూరిటీ సిబ్బంది మోహరించి భారీ ఎత్తున బందోబస్తు తో కార్మికులు ఈ కార్యక్రమం లో పాల్గొనకుండా నిఘా ఏర్పాటు చేసి నాయకులు గేట్ లోపలికి పోకుండా ఖటిన ఆంక్షలు యాజమాన్యం విధించినది. అయినా కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ లు పాల్గొని మాట్లాడుతూ 2024 ,25 ఆర్థిక సంవత్సరం లాభాలు ప్రకటించి, 35శాతం చెల్లించాలి. సొంతింటి పథకం అమలు పర్చాలి, దీనివల్ల ప్రభుత్వానికి, కంపెనీకి లాభం చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 42 వేల కోట్ల రూపాయలు యాజమాన్యం తిరిగి రాబట్టాలి మారుపేర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలి పాన్ ఆధార్ లింక్ కాక ఇన్కమ్ టాక్స్ అధిక మొత్తంలో రికవరీ అవుతుంది డిపెండెంట్ ఉద్యోగాలు పెండింగ్లో పడుతున్నాయి అధికారులకు చెల్లిస్తున్నట్లు అలవెన్స్ (పేర్క్) పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు కూడా చెల్లించాలి, మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించి గతంలో లాగా అన్ఫిట్ ఇన్ వాల్యూ డేశన్ చేయాలి,క్లారికల్ టెస్ట్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు టెస్ట్ నిర్వహించలేదు. వెంటనే నిర్వహించాలి, 2016 17 బ్యాచ్ జే ఎం ఈ టి వారికి ఖాళీలను తో సంబంధం లేకుండా ఓవర్మెన్ ప్రమోషన్ ఇవ్వాలి సర్ఫేస్ ఖాళీలు గతంలో ఉన్న పద్ధతి ప్రకారం భర్తీ చేయాలి బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలి ఈపీ ఆపరేటర్స్ కి ఖాళీలతో సంబంధం లేకుండా టైం టు టైం అప్డేట్ ప్రమోషన్ ఇవ్వాలి. తదితర డిమాండ్లతో సిఐటియు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరి కృష్ణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

### లంబాడీల ఆత్మగౌరవం అని దెబ్బతిస్తే సహించం

### భారీగా తరలివచ్చిన లంబాడీలు

### ఈనెల 14 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే లంబాడీల ఆత్మకూరు ర్యాలీ నీ జయప్రదం చేయాలి

### తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత




తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 11. నాగుపల్లి నుండి దమ్మపేట మండల కేంద్రం వరకు లంబాడీల భారీ ప్రదర్శన ర్యాలీ . తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు,సుప్రీంకోర్టు లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి, ఈ సందర్భంగా లంబాడి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ట్రైబల్ గా, ఎస్టీలుగా గుర్తించబడ్డారని , అన్నదమ్ములగా ఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో జిఓ న0 .3, 5 వ షెడ్యూల్డ్ 1/70 ,పెస చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమకమైన తెల్లం వెంకటరావు రాజ్యాంగానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మాని లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు ఆదివారం ఈ నెల 14న కొత్తగూడెం లో జరిగే గౌరవనీని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ , న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, దమ్మపేట మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, శ్రీను నాయక్ , వీరు నాయక్,మోహన్ నాయక్, కేశవ్ నాయక్, భాస్కర్ రావు నాయక్, ఈ .శ్రీనివాసరావు, పెంటి , సర్వేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత ఉందనే అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు..

### జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు,

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 11:గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ) పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు , (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని,గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదనీ, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదనీ ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ గారు, సేల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (64) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృధా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు.రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27. వేల 347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ గారి నిత్య పర్యవేక్షణలో రైతులకు (44) సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా (20) రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రతినిత్యం జిల్లాలోని సీనియర్ అధికారులను, ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో పాటు తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, సహకార శాఖ, అన్ని విభాగాల ను సమన్వయపరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబంధిత కేంద్రాల కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పోర్టల్ లో ఉన్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు.

కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

### అటవీ శాఖ అధికారి వజహాత్

### అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించిన కొత్తగూడ, గంగారం మండలాల అటవీ శాఖ



తొలిసమయం,కొత్తగూడ:విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ సిబ్బంది త్యాగాలు మరువలేనివని అటవీ శాఖ అధికారి వజహాత్ అన్నారు. గురువారం అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బట్టు ఆదేశాల అనుసరం కొత్తగూడ, గంగారం మండలాల అటవీ శాఖ అధికారులు వజహాత్, మంగీలాల్ ఆధ్వర్యంలో సిబ్బంది మౌనం పాటించారు. విధి నిర్వహణలో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్న అటవీ అధికారులను స్మరించుకున్నారు. ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ భారీ ర్యాలీ నిర్వాహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ వో లు, సెక్షన్ అధికారులు,బీట్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా ప పకడ్బందీగా యూరియా పంపిణీ

### ప్రతి రైతుకు యూరియా అందుతుంది సహకార పరపతి సంఘం ఛైర్మన్ చాపల యాదగిరి రెడ్డి

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 11 :యూరియా గురువారం మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఛైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, ఏవో వీరాసింగ్, తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు,
ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి ఒక రైతుకు యూనియన్ అందించడం జరుగుతుందని మరిపెడ క్లస్టర్ కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు,ఈరోజు అబ్బాయి పాలెం, తాళ్ల ఊకళ్ళు, ఇంకం పహాడ్, ఎల్లంపేట, ఉల్లేపల్లి, తదితర గ్రామాల సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వము నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులకు ఆయన కృతజ్ఞతలు



తెలిపారు, రైతుల వివరాల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు సహకార శాఖ అధికారులు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక రైతుకు యూరియా అందెందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు, రోజువారి వచ్చే యూరియా వివరాలు సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్తితులు లేకుండా చర్యలు తీసుకున్నాం జరుగుతుందని, కేంద్రాలలో త్రాగునీరు టెంటు ఛైర్స్ సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు, యూరియా తీసుకుంటున్న రైతు యొక్క అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ స్వేచ్ఛాయుత వ్యూహామే!



%భారత విదేశాంగ విధానం గురించి ఎస్‌సిఒ తియాన్‌జిన్ సమావేశాల తర్వాత పలు విధాలైన వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. వాటిలో అన్నింటి కన్న ఎక్కువగా కనిపిస్తున్న అభిప్రాయం, భారతదేశం ఇక అమెరికా కూటమికి పూర్తిగా దూరమైపోయి చైనా, రష్యా కూటమిలో చేరిపోవటం ఇంకా జరగకున్నా ఆ దిశలో ప్రయాణం మొదలుపెట్టిందినేది.. ఈ అభిప్రాయానికి పరాకాష్ట అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి వినిపించింది. తామిక ఇండియాను రష్యాను కూడా చైనాకు కోల్పోయినట్లు తోస్తున్నదని దీనమైన మొహంతో అన్నారాయన. ఆ ముగ్గురి మైత్రి చిరకాలం వర్ధిల్లుగాక అని ఆశీర్వదించారు. చపలచిత్తానికి పేరుబడిన ఆయన ఆ మరునాడే మాట మార్చి, అట్లా కాదు ప్రధాని మోడీ తన ప్రియమిత్రుడేనని ప్రకటించారు. అందుకు మోడీ కృతజ్ఞతలు తెలుపుతూ అమెరికాతో తాము వ్యూహాత్మక భాగస్వాములమని గుర్తుచేసారు.ఇంతకూ ఏమి జరుగుతున్నట్లు? అది చర్చించే ముందు ట్రంప్ ప్రకటనలోని ఒక ఆసక్తికరమైన అంశాన్ని గుర్తించాలి. తాము చైనాకు భారతదేశాన్ని కోల్పోయామనటంతో ఆగక రష్యాను కూడా పేర్కొనటమేమిటి? రష్యా, చైనాలు పూర్తిగా సన్నిహితమైనవే కదా? అయినప్పటికీ ట్రంప్ ఆ విధంగా మాట్లాడారంటే, రష్యా మునుముందు చైనాకు దూరమై తమకు మిత్రదేశంగా మారగలదని ఆశించి, ఇపుడు తియాన్‌జిన్ పరిణామంతో భంగ పడ్డారా? ట్రంప్ ఈ ప్రస్తావనను ఎందువల్లనో ఎవరూ చర్చించటం లేదుగాని, ఇది అమెరికన్ వ్యూహాత్మక రాజకీయాల దృష్ట్యా ఎంతమాత్రం విస్మరించగలది కాదు. ఈ చర్చను కొద్దిసేపు పక్కనఉంచి భారతదేశం విషయం చూద్దాము.తియాన్‌జిన్‌తో పాటు అందుకు కొద్ది ముందు వెనుకలుగా జరిగిన పరిణామాలను గమనించినపుడు మూడు విషయాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఒకటి, బహుళ ధ్రువ ప్రపంచ భావన వైపు ఇండియా గతం కన్న మరికొంత ముందుకు జరిగింది. రెండు, అమెరికన్ కూటమితో తెగతెంపులు చేసుకునే ఆలోచనలు ఎంతమాత్రం లేవు. మూడు తన ప్రయోజనాల కోసం స్వేచ్ఛాయుత వ్యూహాన్ని అనుసరించే వెనుకటి విధానమే మునుముందు కూడా కొనసాగుతుంది. వీటిలో మూడవ దానికి సంబంధించి కొన్ని దృష్టాంతాలను చూడండి. చైనాకు మోడీ అమెరికాకు సన్నిహితమైన జపాన్ మీదుగా ప్రయాణించి పలు ఒప్పందాలు చేసుకున్నారు. దక్షిణ చైనా సముద్రం ద్వారా స్వేచ్ఛా సముద్రయానం, అరుదైన లోహాలు, ఖనిజాలు, పరస్పర భద్రతల వంటి ప్రస్తావనలు వచ్చాయి. వీటిలో ముఖ్యంగా స్వేచ్ఛా సముద్రయానం విషయమై చైనా ఒకవైపు, అమెరికాతోపాటు ఇండియా, జపాన్, ఫిలిప్పీన్స్ వంటివి మరొకవైపు ఉన్నాయి.క్వాడ్ అయితే మరింత విస్తృతమైనది, దీర్ఘకాలిక వ్యూహం కలది. ఇండో పసిఫిక్ అనే పేరిట ఈ సముద్రాలన్నింటా చైనాను కట్టడి చేసే ఉద్దేశంతో అమెరికా ఆస్ట్రేలియా జపాన్ ఇండియాలతో కూడిన వేదిక అది. దానిని సైనిక కూటమిగా మార్చే అమెరికా ప్రయత్నాలతో భారత దేశం విభేదించింది గాని, అదే సమయంలో అందులో భాగస్వామికావటం గమనించ దగ్గది. నిజానికి సునామీ సమయంలో 2007లో ఏర్పడిన క్వాడ్ లక్షాలు వేరు. తర్వాత పదేళ్లకు 2017లో అమెరికా దానిని స్పష్టంగా చైనా వ్యతిరేక సంస్థగా మార్చింది. ఆ విషయం తెలిసినప్పటికీ మోడీ ప్రభుత్వం చైనాతో గల సమస్యల కారణంగా దేశప్రయోజనాల కోసం అందులో కొనసాగింది. ఇంతకూ విషయమేమింటే, అటువంటి పరస్పర సంబంధాలు గల జపాన్ మీదుగా మోడీ చైనాకు ప్రయాణించటం ఒక సంకేతాత్మకం కాగా, ఎస్‌సిఒ సమావేశాలు జరిగిన వెంటనే, బీజింగ్‌లో నిర్వహించిన జపాన్ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకపోవటం రెండవది అయింది. వాటిలో పాల్గొనవద్దని పాన్ అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది.పోతే, చైనా వ్యతిరేక క్వాడ్ కూటమిలో సభ్యత్వం గల భారతదేశం, ఈ సంవత్సరం చివరిలో ఢిల్లీలో జరగవలసిన ఆ సంస్థ సమావేశాలను యథావిధిగా నిర్వహిస్తున్న తప్ప, తియాన్‌జిన్ దృష్ట్యా మానుకోవటం లేదు. అదే ధోరణిలో బ్రెజిల్ ఆధ్వర్యాన రెండు రోజుల క్రితం జరిగిన బ్రిక్స్ ఆన్‌లైన్ సమావేశాలలో మోడీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. దీని అర్థం బ్రిక్స్‌కు వ్యతిరేకమని ఎంతమాత్రం కాదు. కాని, దౌత్య వ్యవహారాలలో చిన్నచిన్న వాటికి, సందర్భాన్ని బట్టి చిన్నచిన్న అర్థాలైనా ఉంటాయి. తియాన్ జిన్‌తో అలక వహించిన అమెరికా అధ్యక్షుడిని కాస్త మెత్త బరిచేందుకు ఇదొక చర్య అయినా ఆశ్చర్యపడనక్కర లేదు. మరొక వైపు అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో, వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్‌లు తియాన్ జిన్ సమావేశాల తర్వాత ఇండియాపై సుంకాలు, వాణిజ్య ఒప్పందపు చర్చల విషయమై ధూర్తంగా, అవమానకరంగా మాట్లాడినా, మామూలుగానైతే ఆగ్రహంగా స్పందించవలసిన భారత అధికారులు ఆ అంశాలపై చర్చలు కొనసాగుతాయని మాత్రమే అనటం గమనించదగ్గది.ఈ విషయాలన్నీ చెప్పేదేమిటి? అమెరికా వైపు చూసినపుడు భారత ప్రభుత్వం తన ఇంతకాలపు వ్యూహాత్మక సంబంధాన్ని, సంయమనాన్ని, సమతులనాన్ని వదలుకోలేదు. కొన్ని సమస్యలు ఎదురవుతుండటం నిజమే అయినా వాటిని దీర్ఘకాల ప్రయోజనాల కోసం భరిస్తూనే ఉండదలచింది తప్ప వ్యూహాన్ని మౌలికంగా మార్చుకోదలచలేదు. అది తన స్వేచ్ఛాయుత వ్యూహంలో ఇంత వరకు వలెనే ఇకముందు కూడా భాగంగా కొనసాగుతుంది. వాస్తవికంగా మాట్లాడాలంటే అమెరికా, రష్యా, చైనాల స్థాయిలో భారతదేశం అగ్రరాజ్యం కానందున, అవసరాలు రెండు పక్షాలతో ఉంటాయి. గనుక, అదే సరైన వ్యూహమవుతుంది. అందువల్లనే, ట్రంప్ టారిఫ్‌లు, తియాన్‌జిన్ సమావేశాలకు ముందు నాటి విధానాలనే ఇప్పటికీ పాటించగలమని చూపుతున్నారు.రెండవ వైపున కనిపిస్తున్నదేమిటి? మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, తిరిగి దేశ ప్రయోజనాల కోసం బహుళ ధ్రువ ప్రపంచంపట్ల ఇంతవరకు కన్నా ఎక్కువ మొగ్గుచూపటం. అది తియాన్‌జిన్‌లో స్పష్టంగా కనిపించింది. పైన అనుకున్నట్లు, భారత దేశం రష్యా, చైనాలతో పోల్చగల అగ్రరాజ్యం ఇంకా కాలేదు గనుక, బహుళ ధ్రువం వైపు ఆ రెండింటిస్థాయిలో మొగ్గటం ప్రస్తుతానికి సాధ్యం కాదు. బ్రిక్స్‌లో ఎస్‌సిఒలలో చేరిన మరే వర్ధమాన దేశానికి కూడా అది వీలు కానిది. కనుకనే అందరూ సమతులనం పాటిస్తున్నారు. అదే సమయంలో బహుళ ధ్రువం వైపు ఇండియా వలెనే వీరందరి మొగ్గు క్రమంగా పెరుగుతున్నది. ఈ విధమైన పరిణామాల కారణంగానే అమెరికా అధ్యక్షుడు, తన అధికారులలో తియాన్‌జిన్ దరిమిలా గతంలో లేని కొత్త ఆందోళనలు కనిపిస్తున్నాయి. భారతదేశం విషయానికి వస్తే, మొదట చెప్పుకున్నట్లు, తన ప్రయోజనాల ప్రకారం స్వేచ్ఛాయుత విదేశాంగ విధాన వ్యూహం కొనసాగుతున్నది. కాకపోతే, బహుళ ధ్రువం వైపు మరింత మొగ్గతో. ఆమేకు బ్రిక్స్, ఎస్‌సిఒ వేదికలుగా జరిగిందేమిటనే చర్చ విస్తృతంగా జరిగినందున ఇక్కడ మళ్లీ చెప్పనక్కరలేదు.ఇపుడు రష్యాను చైనాకు కోల్పోవడమంటూ ట్రంప్ చేసిన చిత్రమైన వ్యాఖ్యను చూద్దాము. అందులో ఆశ్చర్యమేమీ లేదు. అమెరికా అంచనాల ప్రకారం వారికి ప్రపంచంలో ఆర్థికంగా, సైనికంగా, రాజకీయంగా అంతిమమైన సవాలుగా నిలిచేది చైనా మాత్రమే. దానిని నియంత్రించి తమ ఆధిపత్యాన్ని ఏకధ్రువ ప్రపంచాన్ని నిలబెట్టుకోవాలంటే వీలైనన్ని దేశాలను, ముఖ్యంగా చైనా ఇరుగు పొరుగు వాటిని, పసిఫిక్ మహా సముద్రంలోని వాటిని తమ వెంట చేర్చుకోవాలి. అందులో భాగంగా రష్యాను సైతం కొంత ఆలస్యంగానైనా తమవైపు తిప్పుకోవాలన్నది అమెరికన్ నాయకులు, థింక్ ట్యాంక్‌లు తమకు తాము నూరిపోసుకుంటున్న విషయం. ఉక్రెయిన్ యుద్ధంలో ట్రంప్ రష్యా చూపుతున్న సానుభూతుల వెనుక ఈ దీర్ఘకాలిక ఆలోచనలు ఉన్నాయన్నది ఒక అంచనా. లేనిదే, ట్రంప్ నోటి వెంట ఇటువంటి అనూహ్యమైన మాట రాగల అవకాశంలేదు. కాని అది నెరవేరగల అవకాశం కూడా కనిపించదన్నది వేరే విషయం.ఈ ధోరణులకు కొనసాగింపు మరొకసారి గత రెండు రోజులలో కన్పించింది. ప్రధాని మోడీ యథా ప్రకారం సంయమన పూర్వకంగా మాట్లాడగా, ట్రంప్ కూడా తన ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూనే ఉండటం గమనించదగ్గది. ఇండియా తమకు ఇప్పటికీ మిత్రదేశమని, మోడీ తనకు మంచి స్నేహితుడని అమెరికా అధ్యక్షుడు అన్న దానికి స్పందనగా ప్రధానమంత్రి, తమ రెండు దేశాలు సహజ మిత్రులని ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న నష్టాలు, తెస్తున్న తీవ్రమైన ఒత్తిడులు కనిపిస్తూనే ఉన్నా, అమెరికాతో పోల్చినపుడు బలహీనమైన దేశం అయినందున మోడీ ఈ విధమైన దౌత్యధోరణిని పాటించక తప్పదు. పైగా రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందపు చర్చలు కొనసాగుతున్నాయి. అవి ఈ సంవత్సరం చివరి వరకు ముగిసేదీ లేనిదీ చెప్పలేము గాని, ముఖ్యంగా వ్యవసాయం, పాడి, మత్స రంగాలను అమెరికా బారినుంచి కాపాడాలన్నది ప్రభుత్వ ప్రయాస. ఈ విధమైన మోడీ మాటలు తియాన్‌జిన్ ధోరణికి భిన్నంగా తోచవచ్చు. కాని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నపుడు అట్లా భావించలేము. బ్రిక్స్, ఎస్‌సిఒలు వేదికలుగా వర్ధమాన దేశాలు ఇప్పటికిపుడు బహుళ ధ్రువ ప్రపంచంలోకి ప్రవేశించబోవటం లేదు. అది క్రమక్రమంగా చేరుకోవలసిన లక్షం. అందుకోసం వర్తమాన వాస్తవాలను విస్మరించలేము.అదిగాక, రక్షణ, ఆర్థికపరమైన, సైద్ధాంతికమైన ఇతర అవసరాలను బట్టి కూడా అమెరికాతో మైత్రిని కొనసాగించక తప్పదు.వైరుధ్యాలమయంగా కొనసాగుతున్నది అమెరికా అధ్యక్షుని ధోరణి మాత్రమే.

## నిబంధనల్లో నిప్పులం అమలులో అలసత్వం వహిస్తున్నారు



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 11.నిబంధనల విషయంలో నిప్పులమంటూ వేలంపాట సమయంలో హెచ్చరికలు చేసిన అధికారులు, తీరా ఆ నిబంధనలు అమలు చేయలేని పరిస్థితులలో జనం అయోమయానికి గురవుతున్నారు. అసలింతకీ ఈ సంత నిర్వహణలో నిబంధనలమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ఎవరిదో మరి.? భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మోరంపల్లిబంజర సంత నిర్వహణ విషయంలో అధికారులు దోబూచులాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అతిపెద్ద సంతగా పేరున్న మోరంపల్లిబంజర వారపుసంత నిర్వహణ తీరు వివాదాస్పదంగా మారి అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోంది. ప్రతి గురు, శుక్రవారాల్లో రెండురోజుల పాటు నిర్వహించుకునేలా ఈ సంతకు వేలంపాట నిర్వహించారు. గురువారం పశువుల క్రయవిక్రయాలు, శుక్రవారం కూరగాయలు, ఇతర సరకుల క్రయ విక్రయాలు జరిగే విధంగా ఈ సంత నిర్వహణకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ సంత వేలంపాట జరిగిన సమయంలోనే వివాదాల నడుమ ప్రతి వారం రెండు రోజుల పాటు మాత్రమే ఇక్కడ లావాదేవీలకు అనుమతులిచ్చిన అధికారులు, నిబంధనలను కఠినంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వేరే రోజుల్లో సంత కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరికలు కూడా. చేశారు. కానీ ఈ నిబంధనలకు వ్యతిరేకంగా ఇక్కడ సంత ప్రతి బుధవారం కూడా నిర్వహిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. గడిచిన ఐదు నెలలుగా ఇది కొనసాగుతోంది. ఈ దుస్థితిపై ఎవరైనా ప్రశ్నించినప్పుడు కాస్త హడావిడి చేస్తున్న అధికారులు, తర్వాత ఏమీ పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. అదేమంటే 'మేం నిర్వాహకులకు నోటీసులు ఇస్తున్నాం, వాళ్లు వాటిని లెక్క చేయడం లేదం'టూ అధికారులే చెప్తుండటం గమనార్హం. నోటీసులిస్తూ ఉన్నప్పటికీ నిర్వాహకులు పట్టించుకోక పోతే ఉన్నతాధికారులు కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నది అంతు చిక్కని ప్రశ్నగా మిగులుతోంది. ఐదు నెలల నుంచి కొనసాగుతున్న ఈ తంతు చూస్తే అధికారుల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. నిబంధనల గురించి వేలంపాట సమయంలో అంత తీవ్రమైన హెచ్చరికలు చేసిన అధికారులు, ఏమీ చేయకుండా చూస్తున్న తీరు పట్ల పలు అనుమానాలు, ఆరోపణలు రేకెత్తుతూ ఉన్నాయి. మోరంపల్లిబంజర వారపు సంత నిర్వహణలో నిబంధనలకు పాతరేస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు పాటించేలా చూడాలని, బాధ్యులైన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి అందజేత




తొలి సమయం మరిపెడ సెప్టెంబర్ 11 2025:
మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, పురుషోత్తమైగూడెం గ్రామంలో ప్రముఖ నాయకుడు నూకల నరేష్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం సెప్టెంబర్ 23, 2025 (మంగళవారం) ఉదయం 10:45 గంటలకు ఘనంగా నిర్వహించబడనుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, హెచ్‌ఆర్సీ మాజీ ఛైర్మన్ ఆర్. సురేందర్ రెడ్డి విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.
విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని నూకల నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు సహోదరుడు ఎన్.వి.ఆర్.ఎన్. రెడ్డి, కుమారులు నూకల అనిరుధ్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి ,హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రనాయక్ ని మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు.
ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నరేష్ రెడ్డి తన జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన పేరు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుంది. ఆయనను స్మరించుకుని ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తుంది అని తెలిపారు.
కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 11 2025: గురువారం హైదరాబాదులోని వారి నివాసంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ తో కలిసి పీసీసీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసినారు . ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించి మహబూబాబాద్ జిల్లాలో యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని సూచించారు మరియు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని చెప్పారు, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విధంగా ,కార్యాచరణను ఏర్పాటు చేసుకోవాలని సూచన చేశారు

## జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 11 2025:మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డిమహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కె.వి పవన్ కుమార్ కథనం ప్రకారం తేది: 10 సెప్టెంబర్ 2025 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు 084926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేసినావారిని, ఈ చర్య




వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందని,084926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి పవన్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపినారు.

దిన పత్రిక
తొలి సమయం



## ఎడిటోరియల్

# రోడ్లు బాగుంటేనే ప్రాణాలకు భద్రత

కర్ణాటక లోని మంగళూరు సమీపాన ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి 66 పై 44 ఏళ్ల మహిళ అకస్మాత్తుగా గుంతలో పడిపోగా, అదే సమయంలో స్పీడుగా వచ్చిన ట్రక్కు చక్రాలు ఆమె ప్రాణాలను బలిగొన్నాయి. రోడ్ల భద్రత ఏ విధంగా ఉందో ఈ సంఘటన చెబుతుంది. 2019 23 మధ్యకాలంలో కేవలం రోడ్లపై గుంతల కారణంగానే టూవీలర్లు మరణాలసంఖ్య 9109 వరకు ఉన్నట్టు రోడ్లు, రవాణా మంత్రిత్వశాఖ వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాదుల దాడులకంటే రోడ్ల గుంతల మరణాలే ఎక్కువగా ఉన్నాయని ఎస్. రాజశేఖరన్ కేసు (2025) కేసులో సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఇటువంటి ప్రమాదాలు అధిక సంఖ్యలో జరగడానికి ఆయా మున్సిపల్ పరిధిలోని అధికారుల బాధ్యతారాహిత్యమే కారణమని సుప్రీం కోర్టు హెచ్చరించింది.రోడ్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం, ముఖ్యంగా నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం వల్లనే గుంతలు పుట్టుకొస్తుంటాయి. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి, నగరాలు, పట్టణాలు, గ్రామాల వరకు రోడ్ల నిర్వహణలో రాజీపడడంలో నిర్లక్షం, ఉదాసీనత ప్రబలంగా కనిపిస్తోంది. రోడ్ల నిర్వహణ నుంచి జీవితాలకు భద్రత పొందడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రజల కనీస హక్కుగా చట్టపరమైన ఆశ్రయం పొందవచ్చని బొంబై హైకోర్టు 2015 లో గుర్తు చేసినప్పటికీ, ప్రజలకు అవగాహన కలగడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో నష్టాలపాలైన బాధితులు తగిన నష్టపరిహారం పొందే హక్కు కూడా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ప్రజాసేవకులు తమ విధుల నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించినప్పుడు ఆర్టికల్ 300 ఉపయోగించి నష్టపరిహార న్యాయం పొందవచ్చని కూడా సుప్రీం కోర్టు సూచించింది. రోడ్ల భద్రత విషయంలో అధికార యంత్రాంగం కచ్చితంగా బాధ్యత వహించవలసి ఉంది. అలాగే ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలోని రోడ్ల నిర్వహణలో తమ అధికారాలను ఉపయోగించితే బాగుంటుంది. రోడ్ల నిర్వహణ సరిగ్గా అధికారులు నిర్వహించేలా చట్టపరమైన చట్రం అవసరం. అలాగే గుంతల మరమ్మతుకు అవసరమైన అత్యాధునిక యంత్రాలను కూడా వారికి సమాకూర్చడం తప్పనిసరి. ఈ పనులను చేపట్టే నిర్లక్షం, ఉదాసీనత వహించకుండా కచ్చితమైన జవాబుదారీ వహించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

## సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధిలో భాగంగానే కోయల ఇంటి

# “ఇలవేల్పుల కు నిధులు ఇవ్వడం బావ్యం”



ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ (డి ఇ)

“కోయల ఇంటి వేల్పుల జాతరలకు కూడ తగినంత నిధులు ఇవ్వాలి అని 3,4,5,6,7 గట్టు గోత్రాల వంశాల వారి తలపతులు, వడ్డెలు, పేరంటాలు అడితి డోలు కళాకారులు, గూడెల పటేల్ దొరల విజ్ఞప్తులను గతంలో అనేక సార్లు రాష్ట్ర,కేంద్ర పాలకుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది కానీ ఇప్పటివరకు స్పందించింది శూన్యం”

మాఘ మాసం వచ్చిందంటే మధ్య భారతంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కోయతుర్ జాతికి చెందిన కోయలలో ఒక ఆదివాసీ ఆధ్యాత్మిక భావన మొదలవుతుంది. ఈ మాసంలో ప్రతి బుధ, గురు వారాల్లో ప్రతి కోయ గూడెంలోని గడపలో ఇళ్ళు, వాకిలి శుభ్రం చేసుకుని సమ్మక్క తల్లి ఆశీస్సులతో పాడి, పంటలు సమృద్ధిగా పండాలని, గోవులు, మేకల మందలు మంచిగా ఉండాలని,కుటుంబం బంధువులంతా పిల్లా, పాపలతో ఆరోగ్యంగా ఉండాలని పసుపు, కుంకుమలతో కూడిన బండారి తల్లికి పెట్టి, తమ నుదుటన కూడా పెట్టుకుని, విప్ప పువ్వు, బెల్లం ముద్ద( బంగారం), విప్ప సారా ఆరబోసి, తమ కోరిన కోర్కెలు తీర్చాలని కోడి లేదా మేకను మొక్కి ఆ తల్లి వనం నుండి గద్దెలకు వచ్చిన తర్వాత మేడారం చేరుకుని మొక్కలు తీర్చుకొనే గొప్ప సంస్కృతి కోయలది. మేడారం కంటే పూర్వం చిరుమల్ల గ్రామంలో, ఆ తరువాత బయ్యక్కపేటలో చందా వంశస్థుల ఆధ్వర్యంలో సమ్మక్క తల్లి జాతరను అంగరంగా వైభవంగా పూర్తి కోయతుర్ ఆచార వ్యవహారాలతో, సంప్రదాయాలతో తలపతులు ( ధర్మకర్తలు) వడ్డెలు ( పూజారులు)నిర్వహించేవారు.

**సమ్మక్కను ఎందుకు తల్లిగా భావిస్తారు కోయలు.**

కోయలు సమ్మక్కను ఎందుకు తల్లిగా భావిస్తున్నారు అన్న దానికి 725 సంవత్సరాల పైబడిన కాకతీయుల చరిత్ర గురించి తెలుసుకోవడం అవసరం. కాకతీయ సామ్రాజ్యంలో ప్రతాపరుద్రుని కాలంలో , నేటి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలోని అటవీ ప్రాంతంతో పాటు, గోదావరి నదికి అవతల వైపున ఉండే ఛత్తీస్గఢ్ లోని బస్తర్ ప్రాంతంలోని అభయారణ్యంలో నివసించే కోయ, గోండు, నాయక్ పోడ్ లాంటి తెగల ప్రజలందరినీ పాలించే మేడ రాజు కాకతీయులకు సామంతులుగా ఉంటూ ప్రతి ఏడు కప్పం కట్టే చరిత్ర. ఐతే మేడరాజుకు ఇద్దరు భార్యలు చందం బోయిరాలు, కనకం బోయిరాలు ఉన్నా చాలా సంవత్సరాలు పిల్లలు లేక శివుణ్ణి పూజిస్తూ వరం ఇవ్వాలని కోరినారని చందా వంశస్థుల మాట.

అటువంటి సమయంలో అడవికి దుంపలు కోసం వెళ్ళిన కోయ ఆడబిడ్డలకు ఒక వెదురు వనం మొదట్లో కేరింతలు కొడుతూ, మహిమాన్విత శక్తితో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న పసి పాప కనపడగానే , ఆ విషయం చందం బోయిరాలుకు తెలియజేయగా , వెంటనే మేడ రాజు ఆజ్ఞతో, దేవ దేవతల ఆశీస్సులతో లభించిన ఆ పసి పాపను స్వీకరించి సమ్మక్కగా నామకరణం చేయడం జరిగింది. ఆ తల్లి అడుగుబెట్టిన వేళా విశేషం వల్లనే కావచ్చు మేడ రాజు ఇద్దరు భార్యలకు పిల్లలు కలగటం, కోయల రాజ్యం సుఖ సంతోషాలతో ఉండటం జరిగింది. సమ్మక్క, నాగులమ్మ పెరిగి పెద్ద వారవటంతో, ముందుగా సమ్మక్కను, మజ్జార్ కొత్తపల్లి రాజ్యం యువరాజైన తన మేనల్లుడైన పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేయాలనుకోవడం, కొన్ని పరిస్థితుల నేపథ్యంలో( దానికి వేరే కథ ఉంది అని చందా, పర్సిక వంశస్థుల మాట) నాగులమ్మ, సమ్మక్క ఇద్దరు కూడా పగిడిద్దరాజు ను కోయల ఆచార వ్యవహారాలతో లగ్గం ( వివాహం) చేసుకోవడం జరిగింది.

దీని తరువాత మేడారం కేంద్రంగా పగిడిద్దరాజు కాకతీయులకు సామంతులుగా ఉంటూ రాజ్య పాలన చేస్తూ ఉండే వాడు. ఒక సారి ప్రకృతి కనికరించక రెండు, మూడేళ్ల పంటలు సరిగ్గా పండగ, కప్పం కట్ట లేకున్నామని ప్రతాపరుద్రునికి సమాచారం ఇవ్వగా, అది సహించలేని కాకతీయులు కోయల రాజ్యంపై యుద్ధం ప్రకటించడం జరిగింది.అంత వరకు తమ అడవి, తమ జీవనం, తమ సంస్కృతి తప్ప ఇతరులు ఎవ్వరూ కూడా తమ స్వయం పాలనపై దాడి చేస్తారనే ఆలోచన లేని కోయతుర్ ప్రజలంతా, తమ పగిడిద్దరాజు నేతృత్వంలో కాకతీయులపై యుద్ధానికి సిద్ధం కావడం వారి ఆత్మగౌరవాన్ని, స్వయం పాలన విధానాన్ని తెలియచేస్తుంది.

ఆదివాసులు అమాయకులైనా, యుద్ధ విద్యలో ఆరితేరినవారు, తమ దగ్గర ఉన్న విల్లు, బాణం లాంటి సాంప్రదాయ ఆయుధాలతో అభయారణ్యంలో ప్రతి అణువు తెలిసిన నేర్పరితనంతో, కాకతీయులకు ముచ్చెమటలు పట్టించారు.

దీనితో వీరిని ఓడించడం కష్టమని తెలుసుకుని ప్రతాపరుద్రుని సైన్యం, కోయల బలహీనతలు తెలుసుకుని, కొంతమంది కోయ యుద్ధ వీరులకు మత్తు మందు అలవాటు చేసి , రాజ్యంలోని అటవీ మార్గాలు, కొండలు, లోయలు తెలుసుకుని దాడి చేసి పగిడిద్దరాజు ను అంతమొందించడంతో, ఆ వార్త విని అతని సోదరుడు గోవిందరాజు, కొడుకు జంపన్న, నాగులమ్మ , సమ్మక్క తమ్ములు అంతా కలిసి కోయ సైన్యంతో కలిసి కాకతీయులపై దండెత్తగా, అప్పటికే కోయ జాతి ద్రోహులైన వారి సమాచారంతో అందరిని మట్టుబెట్టడం జరిగింది . చివరికి ఈ విషయం తెలిసి ఆగ్రహంతో , కత్తిని, విల్లంబుని చేత బట్టి, పూనకం వచ్చినట్లు యుద్ధ భూమిలో దొరికిన శతృ సైన్యాన్ని హతమార్చడంతో ఇది ఊహించని కాకతీయులు అడవిలో తలో దిక్కు పారిపోవడం జరిగిందని పెద్దల మాట.

పురాణాల్లో ఏ విధంగా నైతే ముందునుంచి దాడి చేయలేక , వెన్ను పోటు పొడుస్తారో ఆ విధంగా సమ్మక్క ను కూడా బరిసలతో వెన్నులో పొడవగా, తీవ్ర రక్త స్రావంతో శత్రువుల చేతికి చిక్కరాదని భావించి, దట్టమైన అడవిలో ఉండే చిలుకల గుట్ట వైపు వెళ్లి ఏ వెదురు వనం నుండి వచ్చిందో ఆ వనం దగ్గరే తన గుర్తులను వీడి మాయమయ్యింది అని చందా వంశస్థులు, అడ్డి డోలు కళాకారుల సమాచారం. ఈ విషయం తెలుసుకున్న అడవిలోని కోయతుర్ సమాజమంతా తీవ్ర రోదనలతో నిండి ఉండగా, పెతర్ రూపంలో(ఆత్మ ఎవరో ఒకరిలో ప్రవేశించడం) ప్రత్యక్షమయి అడవిలో నివసించే ఆదివాసీ లందరికీ ఎటువంటి సమస్య వచ్చిన ఆ సమస్యను నా బండారి పెట్టుకుంటే తీరుస్తానని,ప్రతి ఏటా వచ్చే మాఘశుద్ధ పౌర్ణమి కి వెదురువనం మొదట్లో కుంకుమభరిణి ద్వారా అందరి మొక్కలు తీర్చడానికి గద్దెల మీదకు వస్తానని చెప్పి తిరిగి అదృశ్యమైంది.

అందుకే అప్పటి నుండి ప్రతి ఏటా మాఘమాసంలో మేడారంలో జరిగే కోయల సమ్మక్క జాతర దిన దిన ప్రవర్ధ మానం చెందుతూ, నేడు కోటి మంది కి పైగా భక్తులు మధ్య భారతంలోని రాష్ట్రాలే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలు, అనేక దేశాల నుండి కూడా అన్ని వర్గాల ప్రజలు కుల మతాల కతీతంగా వస్తుండటాన్ని బట్టి సమ్మక్క తల్లి మహత్యం ఏ స్థాయిదో తెలుస్తుంది. అదేవిధంగా మేడారం క్షేత్రం ఇంకా అబివృద్ధి చేయడానికి , విశ్వ వ్యాప్తం చేయడం ద్వారా ఆధ్యాత్మిక టూరిజం పెంచడానికి, ఈ జాతరతో ముడిపడిన కోయల ఇంటి వేల్పుల జాతరలకు కూడా తగినంత నిధులు ఇవ్వాలని తలపతులు, వడ్డెలు, పేరంటాలు, అడ్డి డోలు కళాకారులు, గుడెల పటేల్, దొరలు పాలకుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది కానీ ఇప్పటి వరకు స్పందించింది శూన్యం.

గత ప్రభుత్వాల వైఖరి ఎలా ఉన్నా ఇప్పటి ప్రజా ప్రభుత్వం లో ఉన్న తమ ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క అయినా ఇంతటి గొప్ప చరిత్ర, సంస్కృతి కలిగిన కోయతుర్ తెగ ఇంటి వేల్పుల జాతరలకు నిధులతో పాటు, వాటి క్షేత్రాల అభివృద్ధికి కావలసిన కనీస మౌలిక సదుపాయాలు నీళ్లు, కరెంట్, రోడ్డు కల్పించాలని, అలాగే మిగిలిన ఆదివాసీ తెగల దేవతల పండుగలు, వాటి క్షేత్రాల అభివృద్ధి కోసం, ఒక ప్రత్యేక “ ఆదివాసీ తెగల ధార్మిక పరిషత్ “ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆదివాసీ తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పత్రికముఖంగా విన్నవించడంతో పాటు, వచ్చే మేడారం జాతరలో చిలుకల గుట్ట నుండి సమ్మక్క తల్లిని 150 కి పైగా కోయ తెగ ఇంటివేల్పుల సమక్షంలో , అడ్డి డోలి చప్పుళ్ళతో గద్దెల వరకు తీసుకువచ్చి, భక్తుల జాతర అనంతరం తిరిగి తల్లిని వనప్రవేశం చేసేలా కార్యక్రమం నిర్వహిస్తే అంతరించిపోతున్న కోయతుర్ తెగ ఇంటి వేల్పుల సంస్కృతి యావత్ దేశానికే కాదు, ప్రపంచానికి తెలియచేయడమే కాదు మేడారం సమ్మక్క జాతర అంటే ఒక ఆదివాసీ ఆధ్యాత్మికతతో జరిగే కోటి మంది భక్తుల జాతర అని పేరు మారుమోగుతుంది.

# కోయల జీవన నాదం రేల



గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఏ భాషలో పాట పాడినా... మనకు వినిపించే వారి తొలి మాట ‘రేలా’. ఆదివాసీలలో ఒక తెగ అయిన కోయగిరిజనుల సంప్రదాయ పాటలను రేల పాటలు అంటారు. రేల అంటే జలరేలా/పండగ అని నిగూడార్థం. రేల పాట ఏవిధంగా పుట్టుకొచ్చిందంటే... పూర్వం ఒకానొక ప్రాంతానికి రాజుగా ‘నాగేంద్రుడు’ ఉండేవాడు. అతని వీపు మీద రాచపుండు (క్యాన్సర్ పుండు) పుట్టింది. దాని అవస్థ భరించలేకపోయిన రాజు తన భటులను అన్ని ప్రాంతాలకు పంపి గొప్ప గొప్ప వైద్యులను పిలిపించుకొని వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఆ రాచపుండు మానలేదు. తనకు సుఖనిద్ర కరువైపోయింది. ఈ బాధ నుండి విముక్తి చేసేవారి కోసం దేశం అంతటా గాలించి, వైద్యులను తీసుకురావాలని భటులను రాజు ఆదేశించారు. వారు అన్ని ప్రాంతాలు తిరుగుతూ తిరుగుతూ చివరికి కోయజాతులు ఉన్న దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఆ సమయంలో కొంతమంది కోయ యువకులు బుడ్డగోసులు పెట్టుకొని, మడుగులో చేపలు పడుతున్నారు. దారిన పోతున్న భటులు వీరిని గమనించి అక్కడకు వచ్చి వారితో కొద్దిసేపు మాట్లాడినారు. వారు వచ్చిన విషయమూ తెలిపారు. ఆ పుండుకు మందు మాకు తెలుసునని కోయలు చెప్పారు. దయచేసి తమ వెంట వచ్చి తమ రాజుగారి తీవ్రమైన పుండు బాధనుండి విముక్తుడిని చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు భటులు.

**కోయ తెగ సహజ గుణం...**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోయ జాతుల వారి సహజ గుణం. సుగుణం కూడా. కనుక వీరు సరేనని భటుల వెంట వెళ్ళారు. ఆ రాజుకు వైద్యం చేయడం ప్రారంభించారు. ఒక్కరోజులోనే చాలా ప్రశాంతంగా రాజు నిద్రపోయాడు. ఆ తరువాత ఏడు రోజుల్లోనే ఆ రాచపుండు బాధ నుండి సంపూర్ణమైన విముక్తిని పొందాడు రాజు. తనను బాధనుండి విముక్తున్ని చేసినందుకు మీరు బహుమతిగా “నా రాజ్యంలో సగం భాగం తీసుకోవాలని కోరగా.. వారు ‘మాకు చాలా సువిశాలమైన అటవీ రాజ్యం ఉంది. నీ రాజ్యం అవసరం లేదని’ తిరస్కరించారు. కనీసం నగలు, ధనం తీసుకొమ్మని కోరతాడు. “మాకు నీ సిరిసంపదలు, వజ్ర వైడూర్యాలు, ధన ధాన్యాలు ఏవి అక్కరలేదు. మా అడవిలో అనేక రకాల పండ్లు, దుంపగడ్డలు పుష్కలంగా ఉంటాయి” అని బదులివ్వగా, “కనీసం ఏదో ఒక బహుమతిని తీసుకొని వెళ్ళాలని” రాజు ప్రాధేయపడతాడు. అప్పుడు ఆ రాజు సన్నిధిలో వున్న సంగీత మేళవాయిద్యాలు, సన్నాయిలు గమనించిన యువకులు, “మాకు వాటిని ఇవ్వమని” కోరగా సరేనని వారికి కృతజ్ఞతతో ఇస్తాడు రాజు.

మిగతావారి దగ్గరకు వెళ్ళి కొంచెం కొంచెం దాహాన్ని తీరుస్తాడు. ఆ విధంగా అనేకసార్లు డొప్పల్లో నీరు తీసుకెళ్ళి అందరి ప్రాణాలు కాపాడుతాడు. అక్కడి నుండి నెమ్మదిగా అందరూ ఆ నీటి జల (ధార) కాడికి చేరుకొని పూర్తిగా దాహాన్ని తీర్చుకొని సేదతీరుతారు.

**ఆ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది...**

ఈరోజు మనమందరం బ్రతక గలిగామంటే ఈ జలదారే కారణం. ఈ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది? చూద్దామని ఒకరివెంట ఒకరు నీటి జలను వెతుక్కుంటూ.. పై ప్రాంతానికి పయనించారు. అక్కడ ఒక ‘రేల’ వృక్షం కనబడింది. దాని వేర్ల క్రింది నుండి ‘జల’ ప్రవహించడం గమనించారు. మనందరికీ పునర్జన్మనిచ్చింది ఈ రేలచెట్టు అని గుర్తించారు. రేల చెట్టు క్రింది నుండి వచ్చిన నీటి జల ఇదేనని ఆనందంతో “రేలా రేరేల రేలా రేలా..... జల రేల” అని పాట పాడుతూ తమ గూడెలకు చేరుకుంటారు కోయవారు. అందుకే



**సంగీత వాయిద్యాలు మోగించుకుంటూ...**

ఆ రాజ్యం నుండి సంగీత వాయిద్యాలు మ్రోగించుకుంటూ నృత్యాలు చేసుకుంటూ తమ ప్రాంతములకు కోయవారు పయనమయ్యారు. అలా నృత్యాలు చేస్తూ నడుస్తున్న మార్గమధ్యలో వారికి బాగా దాహం వేసింది. ఉసిరి పుల్లలు నములుతూ కొంతసేపు వారు సేదతీర్చుకున్నా కూడా ఇక నీరు లేకపోతే బ్రతకలేని పరిస్థితికి వస్తారు. ఎక్కడి వారు అక్కడే పడిపోతారు. అందరిలో ఒక పెద్దాయన చిన్న చిన్నగా దొర్లుతూ పయనం కొనసాగించగా అతని కంటికి ఒక నీటి ధార (జల) కనిపించింది. తన దాహాన్ని తీర్చుకొని వెంటనే ఆకుడొప్పలలో నీరు తీసుకొని తన వెంట వచ్చిన

కోయవారికి పునర్జన్మనిచ్చి తమ జీవితాలకు వెన్నెల కాంతులు ప్రసాదించిన రేలచెట్టును, దాని నుండి వచ్చిన నీటిజల ఇతివృత్తమును పొగుడుతూ, నాట్యం చేస్తూ రేల పాట పాడుతుంటారు. కాలానుక్రమంలో కోయ రాజ్యాలు ఏర్పడినట్టు పెద్దలు(డాక్టర్ వాసం వీరస్వామి కథనం ప్రకారం) చెబుతున్నారు. ఇప్పటికీ రేల చెట్టు వున్నచోట నీటిజల ఉండటం శాస్త్రీయత కూడా. అందుకే ఈ పాట కోయవారి సంప్రదాయ జాతి గీతంగా మారింది. వారసత్వంగా తమ పండుగలు, ఉత్సవాలలో రేల పాటల దృశ్యాలు అపురూపం. ఈ రేల గీతం నేటి వరకూ.. అందరి నోటా జానపదంగా వినిపిస్తుంటుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101